# ఓబద్యా

1 ఓబద్యాకు కలిగిన దర్శనము. ఎదోమును గురించి
ప్రభువగు యెహోవా సెలవిచ్చునది. యెహోవా
యొద్ద నుండి వచ్చిన సమాచారము మాకు వినబడెను.
–ఎదోము మీద యుద్ధము చేయుదము లెండని
2 జనులను రేపుటకై దూత పంపబడియున్నాడు.। నేను
అన్యజనులలో నిన్ను అల్పునిగా చేసితిని, నీవు
3 బహుగా తృణీకరింపబడుదువు.। అత్యున్నతమైన
పర్వతములమీద ఆసీనుడవైయుండి కొండసందులలో
నివసించువాడా–నన్ను క్రిందికి పడద్రోయగలవాడె
వడని అనుకొనువాడా, నీ హృదయపు గర్వముచేత
4 నీవు మోసపోతివి.। పక్షిరాజు గూడంత యెత్తున
నివాసము చేసికొని నక్షత్రములలో నీవు దాని కట్టినను
అచ్చటనుండియు నేను నిన్ను క్రింద పడవేతును; ఇదే
5 యెహోవా వాక్కు.। చోరులే గాని రాత్రి కన్నమువేయు
వారే గాని నీ మీదికి వచ్చినయెడల తమకు కావలసి
నంతమట్టుకు దోచుకొందురు గదా. ద్రాక్షపండ్లను
ఏరువారు నీయొద్దకు వచ్చినయెడల పరిగె యేరు
కొనువారికి కొంత యుండనిత్తురుగదా; నిన్ను చూడగా
6 నీవు బొత్తిగా చెడిపోయి యున్నావు.। ఏశావు సంతతి
వారి సొమ్ము సోదా చూడబడును; వారు దాచి పెట్టిన
7 ధనమంతయు పట్టబడును.। నీతో సంధిచేసినవారు
నిన్ను తమ సరిహద్దువరకు పంపివేయుదురు; నీతో
సమాధానముగా ఉన్నవారు నిన్ను మోసపుచ్చి నీకు
బలాత్కారము చేయుదురు, వారు నీ యన్నము తిని
నీ కొరకు ఉరి యొడ్డుదురు; ఎదోమునకు వివేచన
8 లేకపోయెను.। ఆ దినమందు ఏశావు పర్వతములలో
వివేచన లేకపోవునట్లు ఎదోములోనుండి జ్ఞానులను
9 నాశముచేతును; ఇదే యెహోవా వాక్కు.। తేమానూ,
నీ బలాఢ్యులు విస్మయమొందుదురు, అందువలన
ఏశావుయొక్క పర్వత నివాసులందరు హతులై
10 నిర్మూలమగుదురు.। నీ సహోదరులైన యాకోబు
సంతతికి నీవు చేసిన బలాత్కారమును బట్టి నీవు అవ
మానము నొందుదువు, ఇక నెన్నటికిని లేకుండ నీవు
11 నిర్మూలమగుదువు.। నీవు పగవాడవై నిలిచిన దిన
మందు, పరదేశులు వారి ఆస్తిని పట్టుకొనిపోయిన
దినమందు, అన్యులు వారి గుమ్మములలోనికి చొరబడి
యెరూషలేముమీద చీట్లువేసిన దినమందు నీవును
12 వారితో కలిసి కొంటివి గదా.। నీ సహోదరుని శ్రమాను
భవదినము చూచి నీవు ఆనందమొంద తగదు; యూదా
వారి నాశన దినమున వారి స్థితినిచూచి నీవు సంతో
షింపతగదు;। నా జనుల ఆపద్దినమున నీవు వారి 13
గుమ్మములలోనికి చొరబడదగదు; వారి ఆపద్దినమున
నీవు సంతోషపడుచు వారి బాధను చూడతగదు; వారి
ఆపద్దినమున నీవు వారి ఆస్తిని పట్టుకొనతగదు;।
వారిలో తప్పించుకొనినవారిని సంహరించుటకు అడ్డ 14
త్రోవలలో నీవు నిలువతగదు, శ్రమదినమందు అతనికి
శేషించినవారిని శత్రువులచేతికి అప్పగింప తగదు.।
యెహోవాదినము అన్యజనులందరిమీదికి వచ్చు 15
చున్నది. అప్పుడు నీవు చేసినట్టే నీకును చేయబడును,
నీవు చేసినదే నీ నెత్తిమీదికి వచ్చును.। మీరు నా పరి 16
శుద్ధమైన కొండమీద త్రాగినట్లు అన్యజనులందరును
నిత్యము త్రాగుదురు; తాము ఇక నెన్నడు నుండనివారై
నట్లు వారేమియు మిగులకుండ త్రాగుదురు.। అయితే 17
సీయోను కొండ ప్రతిష్ఠితమగును, తప్పించుకొనినవారు
దానిమీద నివసింతురు, యాకోబు సంతతివారు తమ
స్వాస్థ్యములను స్వతంత్రించుకొందురు.। మరియు 18
యాకోబు సంతతివారు అగ్నియు, యోసేపు సంతతి
వారు మంటయు అగుదురు; ఏశావు సంతతివారు
వారికి కొయ్యకాలుగా ఉందురు; ఏశావు సంతతివారిలో
ఎవడును తప్పించుకొనకుండ యోసేపు సంతతివారు
వారిలో మండి వారిని కాల్చుదురు. యెహోవా మాట
యిచ్చియున్నాడు.। దక్షిణ దిక్కున నివసించువారు 19
ఏశావుయొక్క పర్వతమును స్వతంత్రించుకొందురు;
మైదానమందుండువారు ఫిలిష్తీయులదేశమును
స్వతంత్రించుకొందురు; మరియు ఎఫ్రాయిమీయుల
భూములను షోమ్రోనునకు చేరినపొలమును వారు
స్వతంత్రించుకొందురు. బెన్యామీనీయులు గిలాదుదేశ
మును స్వతంత్రించుకొందురు.। మరియు ఇశ్రాయేలీ 20
యుల దండు, అనగా వారిలో చెరపట్టబడినవారు
సారెపతువరకు కనానీయుల దేశమును స్వతంత్రించు
కొందురు; యెరూషలేమువారిలో చెరపట్టబడి సెఫారా
దునకు పోయినవారు దక్షిణదేశపు పట్టణములను
స్వతంత్రించుకొందురు.। మరియు ఏశావుయొక్క 21
కొండకు తీర్పుతీర్చుటకై సీయోను కొండమీద రక్షకులు
పుట్టుదురు; అప్పుడు రాజ్యము యెహోవాది యగును.